అస్సాం కేంద్రంగా నగరంలో డ్రగ్స్ దందా

రూ.20 లక్షల విలువైన 254 గ్రాముల ఆంఫటమైన్ డ్రగ్ స్వాధీనం

ఇద్దరు నిందితులు అరెస్ట్

సిటీబ్యూరో, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ): అస్సాం కేంద్రంగా నగరంలో డ్రగ్స్ దందా చేస్తున్న ఇద్దరు భార్యాభర్తలను పశ్చిమ మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.20లక్షల విలువైన 254గ్రాముల ఆంఫటమైన్ డ్రగ్‌తో పాటు ద్విచక్రవాహనం, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైవీఎస్.సుధీంద్ర కథనం ప్రకారం.. అస్సాం రాష్ట్రానికి చెందిన ఆతిఫ్ అస్లామ్‌ఖాన్, సుభానీ బేగం భార్యాభర్తలు. స్థానికంగా సిమ్‌కార్డులు విక్రయిస్తుంటాడు. అయితే వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో అదే ప్రాంతానికి చెందిన ప్రొనయ్‌దాస్ అనే డ్రగ్స్ వ్యాపారితో పరిచయం ఏర్పర్చుకుని అతడి వద్ద డ్రగ్స్ కొనుగోలు చేసి అవసరం ఉన్నవారికి విక్రయించడం మొదలు పెట్టాడు. ఈ క్రమంలోనే ఆతిఫ్ ఖాన్ 300గ్రాముల ఆంఫటమైన్ డ్రగ్‌ను ప్రొనయ్‌దాస్ వద్ద నుంచి కొనుగోలు చేశాడు. అనంతరం తన భార్యతో కలిసి రైలులో నగరానికి చేరుకున్నాడు. బేగంపేటలోని ప్రకాశ్‌నగర్‌లో ఇల్లు అద్దెకు తీసుకున్న దంపతులు తమకు పరిచయం ఉన్న వారు, స్నేహితుల ద్వారా డ్రగ్స్‌ను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు బేగంపేట పోలీసులతో కలిసి ఆతిఫ్ నివాసంపై దాడులు జరిపారు. ఈ దాడుల్లో దంపతులిద్దరినీ అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.20లక్షల విలువ చేసే 254 గ్రాముల ఆంఫటమైన్ డ్రగ్‌తో పాటు మూడు సెల్‌ఫోన్‌లు, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అంతే కాకుండా నిందితుల వద్ద డ్రగ్స్ కొనుగోలు చేసిన 11మందిని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ దాడుల్లో ఇన్‌స్పెక్టర్ ఇ.జంగయ్య, ఎస్ఐ జి.నవీన్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మెఫెడ్రోన్ డ్రగ్ తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

రూ.50 లక్షల విలువ చేసే కిలో మెఫెడ్రోన్ స్వాధీనం

మేడ్చల్, నవంబర్ 30 : హానికరమైన మెఫోడ్రోన్ డ్రగ్‌ను తరలిస్తున్న వ్యక్తిని మేడ్చల్ పోలీసులతో కలిసి టీజీ న్యాబ్ (యాంటీ నార్కోటిక్ బ్యూరో) పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను డీసీపీ కోటిరెడ్డి మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శనివారం వెల్లడించారు. ఏపీ పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన అల్లూ సత్యనారాయణ(43) కుత్బుల్లాపూర్ మండలం షాపూర్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. సంగారెడ్డి జిల్లా ఐడీఏ బొల్లారంలో ఉన్న రుద్ర టెక్నాలజీలో పని చేస్తున్నాడు. అతడు ఏడేళ్ల నుంచి మెఫెడ్రోన్, ఎపిడ్రిన్ డ్రగ్ తయారు చేస్తున్నాడు. ఈ డ్రగ్ తయారీకి యాదిరిగుట్టలో మూతపడిన యాదాద్రి లైఫ్ సైన్సెస్ కంపెనీని వినియోగించుకుంటున్నాడు. డ్రగ్‌ను తయారు చేసిన తర్వాత కంపెనీ యజమాని వాసుదేవ చారి, అతడి స్నేహితుడు అయిన కృష్ణారెడ్డికి విక్రయిస్తున్నాడు. వారికి విక్రయించడంతో పాటు సత్యనారాయణ కూడా సొంతంగా మాదకద్రవ్యాల వినియోగదారులకు ఈ డ్రగ్‌ను విక్రయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు సైబరాబాద్ టీజీ న్యాబ్ అధికారులు, మేడ్చల్ పోలీసులతో కలిసి శుక్రవారం మేడ్చల్ పారిశ్రామిక వాడ వద్ద నిఘా పెట్టారు. మేడ్చల్ చెక్‌పోస్టు మీదుగా మెఫాడ్రోన్ డ్రగ్‌ను తరలిస్తుండగా సత్యనారాయణను పట్టుకున్నారు. అతడి నుంచి కిలో మెఫాడ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. సత్యనారాయణను అదుపులోకి తీసుకొని విచారించగా కృష్ణారెడ్డి, వాసుదేవ చారి, మహ్మద్ ఇస్మాయిల్, మచ్చ భానుప్రసాద్, చీపిరి సునీల్, ఫైజాన్ అహ్మద్, వాసుదేవ చారి, మసూద్ డ్రగ్ తయారీ, విక్రయంలో బాధ్యులుగా ఉన్నట్టు వెల్లడైంది. వారంతా పరారీలో ఉన్నారని, త్వరలో వారిని పట్టుకుంటామని డీసీపీ కోటిరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్ రూ.50 లక్షల వరకు ఉంటుందని చెప్పారు. ఈ మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. ఈ సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ కోటిరెడ్డి, పక్కన ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ సత్యనారాయణ

నిరాదరణకు గురైన చిన్నారులను తీర్చిదిద్దాలి

హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నందా

సైదాబాద్, నవంబర్ 30: సమాజంలో నిరాదరణకు గురైన చిన్నారులకు విద్య, వసతి, రక్షణ, అనువైన వాతావరణం కల్పించి ప్రోత్సహించాలని హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నందా అన్నారు. శనివారం సైదాబాద్‌లోని రాష్ట్ర బాలల సంక్షేమం, సంస్కరణల శాఖ (జువైనల్ హోం డిపార్టుమెంట్) ఉప సంచాలకులు డాక్టర్ మిర్జా రజాక్ అలీ బేగ్ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు, సత్కార సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

అనాథ, వీధి బాలలకు వసతి, విద్య, మానసిక పరివర్తనలో మార్పులు తీసుకొచ్చి వారిని ప్రోత్సహించాలన్నారు. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు సరైన మార్గంలో నడుచుకున్నప్పుడే దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. చిన్నారుల హక్కుల పరిరక్షణతోపాటు వారిని సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జువైనల్ చిన్నారుల కోసం మిర్జా బేగ్ చేసిన సేవలు వారి ఉజ్వల జీవితానికి ఎంతో ఉపయోగకరంగా మారనున్నాయని రాష్ట్ర బాలల సంక్షేమం, సంస్కరణల శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ అన్నారు. కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ కిస్మత్ కుమార్, సుకుమార్, రాంచంద్రమూర్తి, కేశవులు, ఉప సంచాలకులు చర్వాక్, నవీన్‌కుమార్, గోపీకుమార్, జ్వాల, నాగేశ్వర్‌రావు, అష్జల్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మిర్జా రజాక్ అలీ బేగ్‌కు మెమెంటోను అందజేస్తున్న హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నందా, డైరెక్టర్ కాంతి వెస్లీ తదితరులు

పత్తి గోదాంలో భారీ అగ్నిప్రమాదం

కుప్ప కూలిన గోదాం

గోసాయిగూడలో ఘటన

మేడ్చల్, నవంబరు 30 : పత్తి గోదాంలో భారీ అగ్ని ప్రమాదం జరిగిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోసాయిగూడలో జరిగింది. ఈ ఘటనలో రూ.కోట్ల విలువ చేసే పత్తి కాలిబూడిదైంది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం...పూడూరు పంచాయతీ పరిధిలో ఉన్న గోసాయిగూడలో ఉన్న ప్రైవేట్ గోదాంలో సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) సేకరించిన పత్తిని నిల్వ ఉంచారు. గతేడాది ఈ గోదాంను సీసీఐ అద్దెకు తీసుకొని, ఆదిలాబాద్ నుంచి పత్తిని ఇక్కడికి తరలించారు. శనివారం మధ్యాహ్నం గోదాంలో ఉన్న గేట్‌కు వెల్డింగ్ చేస్తుండగా ప్రమాదశాత్తు మిరుగులు ఎగిరొచ్చి పత్తి మీద పడటంతో మంటలు అంటుకున్నాయి. కొద్ది సేపట్లోనే మంటలు వ్యాపించి, ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. మంటల వేడికి గోదాం గోడలు దెబ్బతిని, పై కప్పు కూలింది. ఆ పక్కనే రసాయన గోదాంలు కూడా ఉండటంతో స్థానికులు ఆందోళన చెందారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు హుటాహుటిన అగ్నిమాపక శకటాలను పంపించారు. ఒకటి, రెండు వాహనాలతో మంటలు అదుపులోకి రాలేదు. దీంతో మల్కాజిగిరి, చర్లపల్లి తదితర ప్రాంతాల నుంచి ఆరు ఫైరింజన్లను రప్పించారు. 40 మంది సిబ్బంది మూడు, నాలుగు గంటల పాటు శ్రమించి, మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. పక్కన ఉన్న గోదాంలకు మంటలు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే పత్తి గోదాంలో అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అయితే అందులో పని చేసే కార్మికులు వెంటనే అప్రమత్తం కావడంతో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. దాదాపు రూ.52 కోట్ల నష్టం జరిగినట్టు సమాచారం.

మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

వ్యక్తితో గొడవ.. బంగారు చైన్ తస్కరణ

కుత్బుల్లాపూర్,నవంబర్30: ఓ వ్యక్తితో అనవసరంగా గొడవకు దిగి తన మెడలో ఉన్న బంగారు చైన్‌ను తెంచుకొని ఉడాయించిన ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. సీఐ విజయ్‌వర్ధన్ కథనం ప్రకారం..జీడిమెట్ల డివిజన్ వెన్నెలగడ్డ ప్రాంతానికి చెందిన పృథ్వీరాజ్ తన స్నేహితుడు సిహెచ్.ఉమామహేశ్వర్‌రావుతో కలిసి ఈ నెల 29న రాత్రి 11.30 గంటలకు సుచిత్రలోని వెస్ట్‌సైడ్ మాల్ వద్ద మాట్లాడుకుంటున్నారు. ఈ క్రమంలో సుచిత్ర చౌరస్తా నుంచి ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అనవసరంగా వారితో గొడవకు దిగారు. ఈ క్రమంలో పృథ్వీరాజ్ మెడలో ఉన్న 16 గ్రాముల బంగారు చైన్‌ను లాక్కొని పరారయ్యారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఫుట్‌బాల్ టోర్నీకి..

జమ్ము కాశ్మీర్ వేదికగా జరుగనున్న 68వ ఎస్‌జీఎఫ్ఐ ఫుట్‌బాల్ టోర్నీలో తెలంగాణ బాలుర అండర్-17 జట్టు బరిలోకి దిగనుంది. ఈనెల 6వ తేదీ వరకు జరిగే టోర్నీలో మొత్తం 38 జట్లు పోటీపడుతున్నాయి. నరేశ్‌కుమార్(హెచ్‌వోడీ), ప్రేమ్‌కుమార్(కోచ్), వేణుగోపాల్(మేనేజర్) తెలంగాణ ప్రతినిధులుగా వ్యవహరించనున్నారు.

లంగర్‌హౌస్‌లో నకిలీ వైద్యుడి అరెస్ట్..

మెహిదీపట్నం, నవంబర్ 30 : పదో తరగతి చదివి ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేసిన ఓ వ్యక్తి డాక్టర్‌గా అవతారమెత్తాడు. 18 నెలలుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తుండగా పోలీసులు దాడి చేసి అతడి ఆట కట్టించారు. శనివారం లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కె.రఘుకుమార్ కథనం ప్రకారం.. షాద్‌నగర్ కంసాన్‌పల్లికి చెందిన రవీందర్ నాయక్(32) పదోతరగతి వరకు చదువుకున్నాడు. ల్యాబ్ టెక్నీషియన్ చేసి, లంగర్‌హౌస్ డిఫెన్స్ కాలనీలో అక్షర క్లినిక్ పెట్టి 18 నెలలుగా వైద్యం చేస్తున్నాడు. అతడిపై అనుమానం వచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. శనివారం సాయంత్రం లంగర్‌హౌస్ పోలీసులు క్లినిక్‌పై దాడి చేసి, అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

ఖేలో ఇండియా జాతీయ క్రీడలు-2026

హైదరాబాద్, ఆట ప్రతినిధి నవంబర్ 30: హైదరాబాద్ వేదికగా ఖేలో ఇండియా జాతీయ క్రీడలు-2026 నిర్వహించేందుకు కేంద్ర క్రీడా శాఖ మంత్రిని ఒప్పించి అనుమతులు పొందిన తెలంగాణ రాష్ట్ర క్రీడల సలహాదారుడు ఏపీ.జితేందర్ రెడ్డికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ కోచ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జే.రాజశేఖర్ రెడ్డి శనివారం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతం పలికారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మెట్టమొదటి సారిగా ఖేలో ఇండియా జాతీయ క్రీడలు -2026 జరగడం క్రీడాకారులకు మంచి శుభ పరిణామమన్నారు.

166 మంది కోచ్‌లను పర్మినెంట్ చేయాలి

హైదరాబాద్, ఆట ప్రతినిధి నవంబర్ 30: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణలో కోచ్‌లుగా బాధ్యతలు నిర్వహిస్తున్న 166 మంది కోచ్‌లను గ్రేడ్-3 ఉద్యోగాల్లో నియమించాలని వారు డిమాండ్ చేశారు. జీవో నం.25లో ఉన్నప్పటికీ నియమించకుండా కోచ్‌లను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న అవినీతి అధికారులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారుడు ఏపీ.జితేందర్ రెడ్డికి శనివారం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ కోచ్స్ అసోసియేషన్ వినతిపత్రం సమర్పించింది. క్రీడాకారులను తయారు చేసినందుకు ప్రథమ నియమావళిలో కోచ్‌లను గ్రేడ్ -3 ఉద్యోగాల్లో డైరెక్టుగా నియమించుకోవాలని డిమాండ్ చేశారు. జీవో 25లో నిబంధనలు ఉల్లంఘిస్తూ 25 ఏండ్లుగా ఒక్కరిని కూడా నియమించలేదని పేర్కొన్నారు.

క్రీడాకారులకు సన్మానం

హైదరాబాద్, ఆట ప్రతినిధి నవంబర్ 30 : దక్షిణాఫ్రికాలో జరుగనున్న కామన్వెల్త్ క్లబ్ కరాటే చాంపియన్‌షిప్‌లో పాల్గొనే భారత జట్టుకు ఎంపికైన తెలంగాణ జేకేఏ కరాటే క్రీడాకారులను పీసీసీ చీఫ్, తెలంగాణ కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ సన్మానించారు. భారత జట్టులో తెలంగాణకు చెందిన సహస్రత్ ఏ.సాయి, ముత్యాల బిల్లారి, భార్గవ్ శివ ఎంపికయ్యారు. భారత జట్టు చీఫ్ కోచ్‌గా కూన రమేశ్ గౌడ్, ఇన్‌స్ట్రక్టర్ సుదర్శన్, తెలంగాణ జట్టు కోచ్ నవీన్ కుమార్ ఎంపికయ్యారు.

సీఎం కప్ టోర్నీకి ఎంపికైన క్రీడాకారులు

సీఎం కప్ టోర్నీకి జట్ల ఎంపిక

హైదరాబాద్, ఆట ప్రతినిధి: హైదరాబాద్ జిల్లా పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రానున్న సీఎం కప్ టోర్నీ కోసం జట్లను ఎంపిక చేశారు. వేర్వేరు విభాగాల్లో ట్రయల్స్‌లో జొహైర్(66కి), డేవిడ్(74కి), జతిన్(83ని), భరత్(93ని), మల్లేశ్(105కి), మహిళల కేటగిరీలో తేజస్విని(52ని), శేషసాయి(63ని), అఖిల(69ని), మహేశ్ వైష్ణవి(76కి) హైదరాబాద్ తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. బుచ్చిదాస్, ప్రవీణ్‌కుమార్, జోసెఫ్ జేమ్స్ ట్రయల్స్ పరిశీలకులుగా పాల్గొన్నారు.

రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సన్మానించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, క్రైమ్ డీసీపీ అరవింద్‌బాబు తదితరులు

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సన్మానిస్తున్న సీపీ సీవీ ఆనంద్ తదితరులు

ట్రై కమిషనరేట్ల పరిధిలో..

పోలీసు అధికారుల పదవీ విరమణ

సిటీబ్యూరో, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ): ట్రై కమిషనరేట్ల పరిధిలోని వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న 19మంది పోలీసు అధికారులు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనరేట్ విభాగంలో నేడు పదవీ విరమణ పొందనున్న 12మంది పోలీసు సిబ్బందిని సీపీ సీవీ.ఆనంద్ సన్మానించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. పిల్లలను మంచి విద్యావంతులు చేయాలని, చాలా మంది సిబ్బంది పిల్లలు ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తుండటం సంతోషకరమన్నారు. పదవీ విరమణ తరువాత ఆరోగ్యకరమైన, సంతృప్తికరమైన జీవనాన్ని గడిపేలా వారిని ప్రోత్సహిస్తూ కుటుంబ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి.శ్రీనివాస్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు ఎస్.శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సైబరాబాద్, రాచకొండ పరిధిలో..

సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో.. పదవీ విరమణ పొందిన ఆర్ఎస్ఐ పి.అనంత్‌రెడ్డి, ఎస్ఐ ఎంఎ.ఖాదర్, హెడ్ కానిస్టేబుల్ ఎస్.సాంబమూర్తిని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సన్మానించి వీడ్కోలు పలికారు. అలాగే రాచకొండ కమిషనరేట్ పరిధిలో పదవీ విరమణ పొందిన ఎస్ఐలు పోచయ్య, ఎం.ప్రభులింగం, ఏఎస్ఐ ఆర్.భరత్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ ఎండి.సాధిక్ అలీలను క్రైమ్ డీసీపీ అరవింద్‌బాబు సన్మానించి వీడ్కోలు పలికారు.కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-326609

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-335868

GOLD FINANCE

★SLNS Jewellary Work: అన్ని బ్యాంకులు మరియు Pvt. Finance కంపెనీలలోని మీ Gold విడిపించి, ప్రస్తుత మార్కెట్ ధరకు కొనబడును. Ph: 6309617426. NT-339397

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326601

మహాదేవ టూర్స్

★మహాదేవ టూర్స్: కాశీయాత్ర-17/02, 02/03, ముక్తినాథ్-14/03, చార్‌ధామ్-04/05. సంప్రదించండి @ 9676637578. NT-326611

TRAINING

★ఫొటోషాప్ ఉపయోగించి ఆల్బం డిజైన్ చేయడం నేర్చుకోండి. మీ ఇంటివద్దనే ఉంటూ నెలకు 50 వేల నుండి లక్ష వరకు సంపాదించే వెడ్డింగ్ ఆల్బం డిజైనింగ్‌ను ఉపాధిగా చేసుకోండి. Ph: +91 7382075928. NT-339338

BUSINESS OFFER

★బియ్యం, ధాన్యం, పప్పు టన్నులు టన్నులు కొంటాం. మాది అతి పెద్ద రైస్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్. ధాన్యం, రైస్ వ్యాపారస్తులు & ఆల్ ఫుడ్ ఐటమ్స్ అమ్మేవారు, రైస్ మిల్లర్లు, మీడియేటర్స్, ఈ బిజినెస్‌లో పెట్టుబడి పెట్టే పార్టనర్స్ డైరెక్ట్: 8008251356. NT-339341-All

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-339312

KRANTHI HOME SOLUTIONS

★ALL CIVIL WORKS Interior, Exterior Painting, Spray Wood Polish Work, Pop False Ceiling Work, Professional Water Proofing Service 9 to 10 years Warranty & Guarantee Plumbing Work, Tiles Work, Carpenter Work, Electrician Work, Marble Polishing Services, Cement and Brick, Artist & Gadapamuggulu, Pest Control, Chedala Nivarana. Contact: B.Raju, 9394785612, 8374282547. NT-339329

PLOT FOR SALE

★DTCP Approved Layout Kadthal Fourth City పరిధిలో గజం: 8,000/- only. Contact No: 6300902677. RRRకి లోపల. NT-326812

★కేవలం 2 లక్షలు 121 గజాల ప్లాట్. డౌన్ పేమెంట్ 51 వేలు, EMI 6 వేలు 25 నెలలు. మహోగని మరియు అంజీరా మొక్కలతో @ నారాయణఖేడ్. 9182841420. NT-326810

★Sainikpuri Telecom Colony, 328 Sq.yds. Plot for Sale. East Face (69x42), Near Main Road. Rs. 80,000/- per Sq.yd. Contact: 9490261854. NT-1519

★Mallapur K.L. Reddy Nagar, Plot No. 60, North Face, 180 Sq.yds. Plot for Sale. Size 32x50. Rs. 50,000/- per Sq.yd. Contact: 9490261854. NT-1518

★Hyderguda, Nalanda Nagar Colony (AG's): E/F, 302 Sq.yards HMDA Plot (Size: 38 x 72) for Sale: 9701362893. NT-338971

LAND FOR SALE

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 9949165733. NT-335192

FLAT FOR SALE

★Premium Residential Flats Ready @ Somajiguda 3 BHK, 2200 Sft., 95 yards UDS, E/F, Gym, Children Play, 2 Car-Parks. 2 Minutes Metro & MMTS Trains. Ph: 7411588999. NT-339339

★Jeedimetla, TSIIC Colony, Shapur Rd., New 2 & 3 BHK, 1000-1550 Sft. @ 5,500/- per Sft., Gym, Party Area, 100% Vastu, Power Backup. Ph: 9989225665, 8790738313. NT-339327

HOUSE FOR SALE

★Kompally Triplex New Villa. Gated Community Near NCL Cly. 238 Sq.Yds. 5BHK 3545 Sft., N/E-Int. Lift @ 3.60 Cr. Ph: 9440631039. NT-338969

PROXY PAINTS BRAND WANTED IMMEDIATELY EXPERIENCED SALESMAN & OPERATOR to work at Hyderabad Vishnu Lakshmi Industries Kukatpally, Hyderabad. KAMSHETTE CHANDRAKANTH Contact : 9246541929

WANTED

jobs Apply Now!

★రియల్ ఎస్టేట్ అనేది మహిళలకు భగవంతుడు కల్పించిన ఒక వరం. ఎటువంటి పెట్టుబడి లేకుండా సాఫ్ట్‌వేర్ జీతంతో సమానంగా డబ్బు సంపాదించాలని అనుకుంటున్నారా? నా పరిచయం మీ జీవితాన్ని మార్చవచ్చు. ప్రయత్నిస్తే తప్పులేదుగా!! Ph: 9963028612. NT-339332

★ఘట్‌కేసర్‌లోగల ఇన్నిన్సిబుల్ US ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిట్టర్స్ 2, రోలింగ్ ఆపరేటర్లు 2, గ్యాస్ కట్టర్లు 2, సా వెల్డర్లు 2, ఆర్క్ వెల్డర్లు 2, గ్రైండర్లు 2, పెయింటర్లు 2, బ్లాస్టర్లు 2, హైడ్రా ఆపరేటర్లు 2, ఎలక్ట్రికల్ మరియు మెకానికల్ మెయింటెనెన్స్ టెక్నీషియన్ 1, టర్నర్ 1, సహాయకులు 11, మెకానికల్ ఇంజినీర్లు, సివిల్ ఇంజినీర్లు 2, సైట్ సూపర్‌వైజర్లు 2, మాసన్లు 5, కార్పెంటర్లు 4, స్టీల్ ఫిక్సర్లు 4, ప్లంబర్లు 2, ఎలక్ట్రీషియన్లు 2, క్రేన్ ఆపరేటర్లు 2, హెవీ ఎక్విప్‌మెంట్ ఆపరేటర్లు 3, సర్వేయర్లు 2, కూలీలు 15, క్రిమినల్ న్యాయవాది మరియు సివిల్ అకౌంట్స్ మేనేజర్, పర్సనల్ అసిస్టెంట్ ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి: 9553111111, 9849010002, 9550727102. NT-339335

★Wanted Automobile Workshop Mechanics and Auto Electrician for Ashok Leyland (LcvS) Contact: 9848428771. NT-339204

★ఎలక్ట్రికల్ స్కూటీ/బైక్స్ కోసం డిస్ట్రిబ్యూటర్స్/డీలర్స్/మార్కెటింగ్ ఏజెంట్స్ (పార్ట్/ఫుల్ టైమ్) కావలెను. Ph: 8977703355 #brkumartrades@gmail.com NT-326832

★డ్రైవర్స్ హెవీ లైసెన్స్ 3 నుండి 5 సం॥ల అనుభవం మల్లాపూర్, నాచారం ఏరియాలలో పనిచేయుటకు. Cont. 8019535482, 9963721414. NT-338972

CHANGE OF NAME

★I, REHANA, W/o. Late Syed Taha Hussaini, R/o. H.No. 11-3-757, Mallepally. Hereby Change My Name REHANA to REHANA SULTANA for all future purposes. NT-326830

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126

మల్కాజ్‌గిరి, E.C.I.L.: 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205